
ప్రజాశక్తి
గురువారం 26 సెప్టెంబర్ 2024 8 పేజీలు
ప్రకాశం బాపట్ల







'థాలి బజావ్' కార్యక్రమంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

'సూపర్ సిక్స్'తో మోసం చేసిన ప్రభుత్వం

8లో





మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి స్వామి

మాగుంట పార్వతమ్మ కన్నుమూత

8లో

నేడు జనసేనలోకి బాలినేని

- నగరంలో వేడి పుట్టిస్తున్న ఫ్లెక్సీల చించివేత
- ఒంగోలులో కొనసాగుతున్న రాజకీయ ప్రచ్ఛన్న యుద్ధం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సమక్షంలో ఆయన పార్టీలో చేరనున్నారు. వైసిపికి రాజీనామా చేశాక ఇప్పటికే పవన్‌తో భేటీ అయిన బాలినేని తన భవిష్యత్‌పై చర్చించారు. ఇద్దరి మధ్య జరిగిన చర్చల సారాంశం ఏమిటన్నది బాలినేని కూడా పూర్తిగా వెల్లడించలేదు. అయితే ఎటువంటి హామీలూ తీసుకోలేదని బాలినేని మీడియాకు చెప్పిన సంగతి తెలిసిందే. వైసిపిలో అవమానాలు భరించలేకనే పార్టీని వీడినట్లు స్పష్టం చేసిన బాలినేని గురువారం నాడు జనసేనలో చేరుతున్నారు. ఇప్పటికే తన అనుచరులతో ఈ వ్యవహారాలు చర్చించారు. భవిష్యత్ కార్యాచరణ ఏమిటనేదీ స్పష్టత లేదు.

బాలినేని జనసేనలో చేరితే ఏదైనా పదవి పొందుతారా? లేదా? అన్నదే పెద్ద చర్చగా మారింది. ఆయన వెంట ఉన్న వైసిపి కార్పొరేటర్లు ఏ నిర్ణయం తీసుకుంటారనేదీ చూడాలి. కొందరు కార్పొరేటర్లు మాత్రం జనసేనలో చేరేందుకు నిర్ణయించుకోగా మరికొందరు పార్టీ మారినా, మారకపోయినా బాలినేని వెంట నడవాలనే ఆలోచనలో ఉన్నారు. మరో వైపు వైసిపి నుంచి కార్పొరేటర్లపై ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. పార్టీని వీడిపోవద్దంటూ బుజ్జగింపులూ చేస్తున్నారని సమాచారం. ఏదేమైనా వైసిపి క్యాడర్ అత్యధికులు బాలినేని బాటలోనే ఉన్నారు. ఆయనకు మద్దతుగానే ఉన్నారు. ఇక ఒంగోలులో మాత్రం రాజకీయ ప్రచ్ఛన్న యుద్ధం ఆగలేదు. నిన్నటివరకూ రాజకీయంగా తలపడిన రాజకీయ శత్రువుల మధ్య వైరం తగ్గలేదు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఘాటుగానే వ్యాఖ్యలు చేశారు. జనసేనలో చేరినా కేసుల నుంచి, అక్రమాల నుంచి తప్పించుకోలేరని బాలినేనిని ఉద్దేశించి అన్నారు. ఇవి తీవ్ర చర్చకు దారితీశాయి. దానికి బాలినేని కూడా స్పందిస్తూ తనపై చేసే ఆరోపణలపై విచారణ చేసుకోవాలన్నారు. సిఎంకు లేఖ కూడా రాశానని గుర్తుచేశారు. బాలినేని కూడా కూటమిలోకి వస్తుండటంతో ఇద్దరి మధ్య సఖ్యత ఏమిటన్నది ప్రశ్నార్థకంగానే ఉంది. ఎందుకంటే దశాబ్దన్నర కాలం నుంచీ ఇద్దరి మధ్య రాజకీయ వైరం ఉంది. 2014కు ముందు జరిగిన ఉప ఎన్నికల్లో 2లో



బాలినేని ఫ్లెక్సీ చించేసిన గుర్తుతెలియని వ్యక్తులు

నేడు జనసేనలోకి బాలినేని

(మొదటిపేజీ తరువాయి)

మాజీ మంత్రి బాలినేనిపై అప్పట్లో దామచర్ల జనార్దన్ పోటీ చేశారు. అప్పట్లో ఓడిపోయినా 2014లో గెలిచారు. మళ్లీ 2019లోనూ ఇద్దరి మధ్య పోరు జరిగింది. ఆ ఎన్నికల్లో బాలినేని గెలిచి మంత్రి అయ్యారు. మొన్న జరిగిన ఎన్నికల్లో మళ్లీ దామచర్ల జనార్దన్ భారీ మెజార్టీతో గెలిచారు. అప్పటి నుంచీ ఇప్పటివరకూ ఇద్దరి మధ్య రాజకీయంగా ఆరోపణలు, ప్రత్యారోపణలతో వాతావరణం వాడివేడిగానే ఉంది. రెండు శిబిరాల్లో రాజకీయ వ్యూహాలూ అదే తీరున నడిచాయి. అనేక సందర్భాల్లో ఘర్షణలు, ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. కేసులు నడిచాయి. గత ఐదేళ్లలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా ఉన్నాయి. ఎన్నికలకు ముందు ఇద్దరి మధ్య వార్ వాడివేడిగానే సాగింది. ఇప్పుడు బాలినేని జనసేనలోకి వెళ్లినా ఇద్దరి మధ్య కూటమి సఖ్యత ప్రశ్నార్థకం గానే ఉంటుందని భావి స్తున్నారు. మరోవైపు ఒంగోలులో జనసేన తరపున ఏర్పాటు చేసిన బాలినేని ఫ్లెక్సీలను కొందరు చించేశారు. దీనిపై నగరంలో రగడ మొదలైంది. బాలినేని ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. దీని వెనుక ఎమ్మెల్యే దామచర్ల హస్తం ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు దామచర్ల కూడా ఇలాంటి చెత్త సాంప్రదాయాలు తమకు తెలియవని హెచ్చరిస్తున్నారు. ఏదేమైనా ఇద్దరి మధ్య దశాబ్దన్నర కాలంగా ఉన్న రాజకీయ వైరం మరో రూపంలో కొనసాగేలా ఉంది. రానున్న కాలంలో కూటమి ఐక్యతను ఇక్కడ పాటిస్తారా? లేదా? అన్నదీ అనుమానంగానే ఉంది. ఇప్పటినుంచీ ఒకే ఒరలో రెండు కత్తులు అన్నట్లుగానే సాగాల్సిఉంటుందా? అనేదీ చర్చగా మారింది.

అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

మండల పరిధిలోని కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాల ఎస్‌జిటి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు గ్రహీత సిహెచ్. సునీతాదేవి ని గ్రామస్తులు బుధవారం సన్మానించారు. కోవిలంపాడు ప్రాథమి కోన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. అనంతరం సర్పంచి షేక్ ఖాదర్‌బి బుజ్జి ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ రాలు సునీతాదేవిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శివప్రసాదాచారి, ఎస్ఎంసి చైర్మన్ బాల కాశయ్య, గ్రామ పెద్దలు అమడసాని బాలకేశవరెడ్డి, పాలపర్తి నారాయణరావు, ఉపాధ్యా యులు, విద్యార్థులుపాల్గొన్నారు

అల్లర్లు సృష్టిస్తే చర్యలు

ప్రజాశక్తి-సిఎస్.పురం :గ్రామాల్లో ఎవరైనా అల్లర్లు సృష్టించినా, గొడవలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సుమన్ తెలిపారు. మండలంలోని డిజీపేట గ్రామంలో ప్రజలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అను మానిత వ్యక్తులు సంచరిస్తుంటే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు.

ముగిసిన వర్కు షాపు

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని వల్లూరు సమీపం లోని రైజ్ కృష్ణ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుచున్న ఇసిఇ విభాగానికి చెందిన విద్యార్థులకు ఐఒటి బేస్డ్ ప్రోటో టైపింగ్ డివైజ్ అనే అంశంపై వర్కు షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాదుకు చెందిన ఏడు టెక్ ప్రైవేట్ లిమిటెడ్ డిప్యూటీ డైరెక్టర్ యాచవరపు కమల్ కుమార్ ఆటోమేటిక్ గా మోటార్ నియంత్రణ, హర్డ్ బీట్ కొలిచే విధానం, గృహోపకరణాలను ఆటోమేటిక్ గా నియంత్రించడం తదితర అంశాలుపై ప్రాక్టికల్‌గా మూడు రోజులు పాటు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు మరిన్ని వర్క్ షాపులు నిర్వహించిటంలో మేనేజ్‌మెంట్ ముందు ఉండని డైరెక్టర్ ఎవి. భాస్కరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నార్, అధ్యాపకులు, పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

D. కృష్ణ చైతన్యకుమార్ తండ్రి రమణారెడ్డి అనువారికి గల రిజిస్టర్‌ల్యాండ్ డాక్యుమెంట్స్ 108/2020 మరియు 118/2022 చీమకుర్తి నందు పోయినవి . దొరికిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు. 9110381635

CHANGE OF NAME

I **SHAIK ABEED**, S/o. Shaik Vali (Old Name) Resident of 3-162/1A, Satyanarayanapuram, Indira Nagar, Ongole, Prakasam District, Andhra Pradesh.
I have Changed my name from **SHAIK ABEED** (Old Name) to **SHAIK ABID** (New Name), as per affidavit dated: 25-09-2024 before public notary, Ongole.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

H.M.O.P.No.134/2022

ముదుమెల జ్యోతి @ భాగ్య జ్యోతి .....పిటీషనర్

Vs

ముదుమెల రామాచారి .... రెస్పాండెంట్

టు: రెస్పాండెంట్
ముదుమెల రామాచారి S/o వెంకయ్య
C/o నందిపల్లి బాలకోటయ్య,
ఎర్ర ఓబనపల్లి గ్రామము, దర్శి మండలం.
ప్రకాశం జిల్లా.

ప్రకటన

మీ నుండి విడాకులు కొరకు పిటీషనర్ వేసిన పై పిటీషన్‌లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం పై పిటీషన్‌ను తేది. 01-11-2024నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగా గానీ, వకీలు ద్వారాగానీ హాజరై పై పిటీషన్ లో మీ ఆక్షేపణ లను తెలియజేయవలెను. లేని ఏడల పై పిటీషన్ ను మీ పరోక్షమందు జేయడమయినది. తీర్మానించడరని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో//

వజ్రాల అంజిరెడ్డి
మారం శ్రీనివాసరావు
తాడికొండ ప్రసాద్ బాబు
పిటీషనర్ తరుపు న్యాయవాదులు,
అద్దంకి

శ్రీ కనిగిరి సివిలు జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

నోటీసు

అండర్ ఆర్డరు 5 రూలు 20 ఆఫ్ సివిలు ప్రొసీజరల్ కోడ్

O.S.No.386/2023

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, కనిగిరి తరపున వారి బ్రాంచ్ మేనేజర్ ... వాది

మరియు

హర్షవర్ధన్ ఫార్మర్ ప్రొడ్యూస్ గ్రూప్, చాకిరాల తరుపున వారి 1వ మరియు 2వ లీడర్లు
1. ఉడుముల శివారెడ్డి,
2. జద్దు వెంకట శివారెడ్డి ..... ప్రతివాదులు

టు,
1. ఉడుముల శివారెడ్డి, తండ్రి: గురు స్వామి రెడ్డి,
2. జద్దు వెంకట శివారెడ్డి, తండ్రి: లక్ష్మీనారాయణ
ఇద్దరు నివాసం :
చాకిరాల గ్రామం, కనిగిరి మండలం,
ప్రకాశం జిల్లా – 523230. గారికి,

పై నెంబరున దావాలో శ్రీ కోర్టు వారు మీకు దావా సమన్లు పత్రికాముఖంగా ఆదేశించియున్నారు. కావున మీరు తే.18-10-2024దిన ఉదయం గం. 10.30 కు మీరు పైకోర్టువారి ఎదుట స్వయంగా గాని మీ లాయర్ ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున నే దావాను తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియచేయ డమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 18-10-2024

యం.వి.విజయకుమార్,
వాది తరుపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9490729398

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 301/2023

షేక్ ఖాదర్ వలి చనిపోతే వారసులు
షేక్ బషీరున్ బేగమ్ మరియు ఇతరులు .. వాదులు

యెదరి

సోమిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ..ప్రతివాది

To
ప్రతివాది చిరునామా
సోమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి
తండ్రి వెంకటరెడ్డి అలియాస్ చిన్న వెంకట రెడ్డి,
హౌస్ నెం 8-17-128-W2,
కాశిరెడ్డినాయన నగర్, గిద్దలూరు టౌన్
మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 27-09-2024 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 27-09-2024 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 27-09-2024

ఇట్లు
పిడతల రాజశేఖర రెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 129/2022

మారంరెడ్డి వరలక్ష్మి ..వాది

యెదరి

నర్రా వెంకట నారాయణరెడ్డి మరియు ఇతరులు ..ప్రతివాదులు

To
3వ ప్రతివాది చిరునామా
నర్రా నాగమ్మ భర్త లేట్ వెంకటరెడ్డి,
గణపవరం గ్రామం, త్రిపురాంతకం మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 27-09-2024 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 27-09-2024 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 27-09-2024

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No:433/2022

అచ్చుత పెద్ద రామ యోగేశ్వరరావు ..వాది

వర్సెస్

ముక్కుమల్ల సుబ్బ లక్ష్మమ్మ మరియు వగైరాలు ...ప్రతివాదులు

టు, (ప్రతివాదులు)
1.ముక్కుమల్ల సుబ్బ లక్ష్మమ్మ,
భర్త బాల కోటయ్య(లేట్), వయసు 60 సంలు,
2. ముక్కుమల్ల వెంకటేశ్వర్ల రెడ్డి,
తండ్రి బాల కోటయ్య(లేట్), 48 సం.లు,
1 టు 2 ప్రతివాదుల నివాసం : బోదపాడు గ్రామం, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.
3. రావి రమాదేవి, భర్త వెంకట రమా కృష్ణారెడ్డి, వయసు 50 సం.లు నివాసం డోర్ నెంబర్: 1-9-278/5/2/3, అడిక్‌మెట్, రామ్‌నగర్ గుండు బస్ స్టాప్, లలితా నగర్, ముషీరాబాద్, నల్లకుంట, హైదరాబాద్ సిటీ, తెలంగాణ రాష్ట్రం.

పై నెంబరు దావాలో మీరు 1,2,3 వ ప్రతివాదులు అయి ఉన్నారు. వాది మీపై దావా దాఖలు చేసినందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు పలుమార్లు నోటీసులు పంపించినను మీరు ఉద్దేశపూర్వకంగా వాటిని తీసుకోవడం లేదు. కనుక మీ హాజరు నిమిత్తం తేదీ:16-10-2024 నకు వాయిదా కలదు. కావున సదరు తేదీన ఉదయం గం 10:30 ని.లకు పైవారి కోర్టులో మీరు గాని మీ తరపు లాయర్ గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేని యెడల మీ పరోక్షమందు దావా తీర్మానం చేయుదురని ఇందుమూలముగా తెలియజేయ డమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ప్రదేశము: మార్కాపురం
వాయిదా తేదీ : 16-10-2024
పొదిలి తేదీ: 25-09-2023

ఇట్లు
బొడిగారి వెంకటేశ్వర్లు,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి & మార్కాపురం, ప్రకాశం జిల్లా.
సెల్ : 99854 36688.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No :110/2022
in
O.S.No:147/2010

Belween:
వాసిపల్లి అంజనరెడ్డి . .. Decree Holder/వాది

వర్సస్

పుట్లూరి బ్రహ్మయ్య మరియు ఇతరులు
... Judgment Debtors/ప్రతివాదులు

To
JDR6). లింగిశెట్టి రోహిత D/o శ్రీనివాసరావు హిందు వయస్సు 23 సంవత్సరములు, నివాసం ఫ్లాటు నెం. 303, శ్రావ్య రెసిడెన్సీ ప్రతిభ కాలేజ్ ప్రక్కన, 1వ లైను– ఎన్.జి.ఓ.కాలని, పవర్ ఆఫీస్ ఎదురు, కర్నూలు రోడ్డు, ఒంగోలు–523002.

పై నెంబరు కేసులో వాది అయిన వాసిపల్లి అంజనరెడ్డి, ప్రతి వాదులు అయిన లింగిశెట్టి రోహిత గార్ల తల్లిగారైన లింగిశెట్టి శివజ్యోతి (డైడ్) గారి పై దావా దాఖలు చేయగా కోర్టువారు డిక్రీ మంజూరు చేసినారు. అట్టి డిక్రీ అమలు నిమిత్తం అమలు కొరకు పై నెంబరు ఇ.పి దాఖలు నాటికి సదరు శివజ్యోతి గారు చనిపోయినందున వారి వారసులు అయిన మీపై ఇపి దాఖలు చేసి పలుమార్లు మీకు నోటీసులు పంపినప్పటికీ తీసుకోకుండా కాలయాపన చేస్తూ ఉన్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలియ జేయడమైనది. మీ హాజరు నిమిత్తం తేది: 16-10-2024 వాయిదా వేసియున్నారు. మీరు స్వతహాగా గాని సంపూర్ణంగా సంజాయిషీ పొందిన అన్నీ ప్రశ్నలకు ఉత్తరములు చెప్పబడిన ఏదో ఒక మనిషి ద్వారా గానీ సదరు దావా కు ప్రతి ఉత్తరం చెప్పగలందులకు పై తేదిన ఉదయం 10.30 గంటలకు, కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ సమాధానాన్ని దాఖలు పరచవలెను. పై చెప్పబడ్డ దినము నందు మీరు హాజరు కాకుండా తప్పిపోయిన ఎడల మీ పరోక్షమందు సదరు వ్యాజ్యమును విమర్శ చేసి తీర్మానించబడునని మీరు తెలుసుకోవలసినది.

వాయిదా తేదీ : 16-10-2024

ఇట్లు
పాలవల్లి సంజీవ రెడ్డి
అడ్వకేట్, ఒంగోలు.
ప్రకాశం జిల్లా

దావా సమను
మహారాజ శ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No: 108/2020

Between:
సన్నెబోయిన వెంకట దత్త .... వాది

Vs

సన్నెబోయిన వివేక్ చంద్ మరియు 11 మంది ఇతరులు ...... ప్రతివాదులు

To
1.చిట్టి బోయిన పద్మావతి W/o శ్రీనివాసరావు R/o వెల్లంపల్లి గ్రామం, మరియు పోస్ట్ మద్దిపాడు మండలం ప్రకాశం జిల్లా
(6వ ప్రతివాది)

పై నంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసి యున్నాడు. సదరు దావాలో 6 వ ప్రతివాది అయి ఉండి ఇందును గూర్చి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయు చున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా దావా సమనులు జారీ చేయవలసిందిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చిఉన్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనాను అభ్యంతరములు ఉన్న యెడల 04-10-2024 వ తేదీ ఉదయం 10.30.ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలపవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి
25-09-2024

ఇట్లు
పంచాగ్నుల రమేష్
అడ్వకేట్
అద్దంకి, బాపట్ల జిల్లా
సెల్ : 9948788290

మహారాజ శ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No: 108/2020

Between:
సన్నెబోయిన వెంకట దత్త .... వాది

Vs

సన్నెబోయిన వివేక్ చంద్ మరియు 11 మంది ఇతరులు ...... ప్రతివాదులు

To
1. సన్నె బోయిన వెంకట కృష్ణయ్య
S/o లక్ష్మీనారాయణ, R/o ఇందిరానగర్,
అద్దంకి పట్టణం, బాపట్ల జిల్లా.
(2వ ప్రతివాది)
2. కొమ్మనబోయిన వెంకట సుశీల
W/o సింగయ్య R/o ఉప్పుటూరు గ్రామం,
మరియు పోస్ట్, పర్చూరు మండలం, బాపట్ల జిల్లా.
(5వ ప్రతివాది)
3. కన్నెబోయిన అనంతలక్ష్మి
W/o లేటు లక్ష్మీనారాయణ
R/o కొరిశపాడు గ్రామం, పోస్టు
కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా.
(11వ ప్రతివాది)

పై నంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసి యున్నాడు. సదరు దావాలో 2,5,11 నంబరు ప్రతివాదులైన మీరు ఇందును గూర్చి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు మరియు ఈ నెంబరు దావాలో I.A No: 983/2020 నంబరున పిటిషనర్/వాది దాఖలు చేసిన ఆర్డర్ 39 రూల్ 1 to 2 సి.పి.సి.ప్రకారం టెంపరరీ ఇంజక్షన్ పిటిషనులో రెస్పాండెంట్ నెంబర్ 4గా చూపబడిన మీలోని 11వ ప్రతివాదికి ఈ విషయమై కూడా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు మరియు పై నెంబర్ పిటిషన్ లో 4వ రెస్పాండెంట్‌గా చూపబడిన 11వ ప్రతివాది అయిన మీకు సదరు పిటీషను నందు నోటీసు జారీ చేయవలసినదిగా కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనను అభ్యంతరములు ఉన్న యెడల 04.10.2024 వ తేది ఉదయం 10.30. ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపనలు తెలపవలయును. లేనియెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి
25-09-2024

ఇట్లు
పంచాగ్నుల రమేష్
అడ్వకేట్
అద్దంకి, బాపట్ల జిల్లా
సెల్ : 9948788290

ప్రజాశక్తి
గురువారం 26 సెప్టెంబర్ 2024

ఉత్సాహంగా చెకుముకి టాలెంట్ టెస్టు

ప్రజాశక్తి-చీమకుర్తి

సైన్స్ ఉద్యమాల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడంలో జెవివి నిర్వహిస్తున్న పాత్ర అభినందనీయమని చీమకుర్తి సిఐ ఎం. సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టుకు సంబంధించిన పరీక్షా పత్రాలను జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ జవహర్, ఎంఇఒలు నరసింహారావు, శివాజీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జెవివి అధ్యక్షుడు నల్లూరివెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడుతూ మూఢవిశ్వాసాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో జెవివి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ జవహర్, మండల అధ్య,కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, చలువాది రమేష్,నాయకులు బి. ఆంజనేయులు,దాసరి సుబ్బారావు,ఎస్‌కె శిలార్, మన్నం సుబ్బారావు, ప్రధానోపాధ్యా యులు వీరాస్వామి, వీరారెడ్డి, నాగకుమార శర్మ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రశ్నాపత్రాలను ఆవిష్కరిస్తున్న సిఐ సుబ్బారావు

కంభం రూరల్ : జన విజ్ఞాన వేదిక కంభం మండల శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో పాఠశాల స్థాయిలో సైన్స్ చెకుముకి సంబరాలు బుధవారం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చెకుముకి ప్రశ్నాపత్రాలను ఎంఇఒ బి.మాల్యాద్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనటం విద్యార్థి సమగ్ర అభివద్ధికి నాంది అని తెలిపారు.జన విజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షులు నారపరెడ్డి. రమణారెడ్డి మాట్లాడుతూ ఆది మానవుడి నుంచి ఆధునిక మానవుడి వరకూ జరిగిన అన్ని పరిణామాలకు సైన్సు ప్రధాన కారణమని తెలిపారు. ప్రధాన కార్యదర్శి వరికుంట్ల. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలోని 9 ప్రభుత్వ మరియు 5 ప్రైవేటు పాఠశాల నుంచి 2220 మంది విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1వ మండల స్థాయి చెకుముకి పరీక్షను నిర్వహించనునట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చెకుముకి కన్వీనర్ షేక్ నాయబ్ రసూల్,ఉపాధ్యాయులు మొయినుద్దీన్, వీరనారాయణ, కాసిం పీరా, పాండురంగ బాబు ,నాగేంద్రం, షేక్ ఇక్బాల్, కొమ్మునూరి.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పొదిలి : జెవివి ఆధ్వర్యంలో పొదిలి ప్రభుత్వ బాలికల పాఠశాలలో పాఠశాల స్థాయిలో చెకుముకి టాలెంట్ పరీక్ష నిర్వహించారు. ప్రశ్న పత్రాలను ఎంఒఒ శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమార్ రెడ్డి, జెవివి జిల్లా కార్యదర్శి దేవ ప్రసాద్, జెవివి నాయకుడు పివి. కొండయ్య, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పొన్నలూరు : మండల పరిధిలోని పొన్నలూరు, ముప్పాళ్ళ, విప్పగుంట, చెన్నిపాడు, ముళ్ళమూరి వారి పాలెం, చెరుకుంపాలెం కస్తూరిబా పాఠశాల, శ్రీ విద్యానికేతన్, శుభోదయం హైస్కూల్‌లో చెకుముకి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జెవివి టాలెంట్ టెస్టుకు మొత్తం 400 మంది విద్యార్థుల హాజరైనట్లు జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ ఉన్నవ్ వెంకట్రావు తదితరులు తెలిపారు

సిఎస్ పురంరూరల్ : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముఖి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కెవి, నర్సయ్య నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లోనూ చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను ప్రధానోపాధ్యాయుడు నాగినేని తిరుపతయ్య ఆవిష్కరించారు. .ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొమరోలు : మండల పరిధిలోని అల్లీనగరం శ్రీ మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించారు. టాలెంట్ టెస్టుకు సంబంధించిన ప్రశ్న పత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. అనంతరం సైన్సు ఉపాధ్యాయుడు నారాయణ, జి. ప్రకాష్ రావు ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్‌వి. నారాయణ, గుడిపల్లి ప్రకాష్ రావు, కోటేశ్వరరావు, శివరాం, చంద్రమోహన్, గురువయ్య పాల్గొన్నారు.

కనిగిరి : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చెకుముకి పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలను ఎంఇఒ నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయదకృథాన్ని, సజనాత్మకతను, ప్రశ్నించేతత్వాన్ని పెంపొందించడం కోసం ,మూఢనమ్మకాలను తొలగించడం కోసం గత 35 సంవత్సరాలుగా జ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కనిగిరి మండలంలోని 13 ప్రైవేట్,14 ప్రభుత్వ పాఠశాలకు చెందిన 1500 మంది విద్యార్థులు చెకుముకి పరీక్షకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు వి.మాలకొండా రెడ్డి, విశ్రాంత ఎంఇఒ మూలే బ్రహ్మారెడ్డి,లింగారెడ్డి పల్లి హెడ్ మాస్టర్ మాధవ శర్మ, సైన్స్ ఉపాధ్యాయుడు నరసింహారావు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి- టంగుటూరు

అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 8 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు తెలిపారు. జరుగుమల్లి మండలం వావిలేటిపాడు గ్రామానికి చెందిన పాలేటి కోటేశ్వరరావు అనే వ్యక్తి అక్రమంగా మద్యం తరలిస్తుండగా టంగుటూరు సౌత్ బైపాస్ రోడ్డు వద్ద అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.నిందితుడి వద్ద 8 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

27న మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి- కనిగిరి

కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 27న ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సీడాప్ మరియు కళాశాలల విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. ఉషారాణి తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. జాబ్ మేళాలో జోయాలుకాస్ ,ముత్తూట్ ఫైనాన్స్, భారత్ ఫైనాన్స్ ఇంక్లూజన్ లిమిటెడ్, హెటెరో ల్యాబ్స్, అమర్ రాజా బ్యాటరీస్, గూగుల్ పే, టాటా క్యాపిటల్స్ డిక్సన్ ఇసుజు మోటార్స్ తదితర కంపెనీలు ప్రతినిధులు పాల్గొనున్నట్లు ఆమె తెలిపారు. కనిగిరి పట్టణం మరియు పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. జాబ్ మేళాలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ కోసం 8008822821, 7917151082, 80088 22821 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు.

బెల్లంకొండ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-రాచర్ల

జనసేన పార్టీ గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బెల్లంకొండ సాయిబాబు జన్మదిన వేడుకలను రాచర్లలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సాయిబాబు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు నాయుడు, అలిశెట్టి వెంకటేశ్వర్లు,తిరుమల శెట్టి వెంకట్రావు,చిన్న,బాలుడు, రవితేజ,సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-సిఎస్.పురం

ప్రముఖ పర్యాటక శైవ క్షేత్రమైన భైరవకోనలో అక్టోబర్ 3నుంచి 11 వరకూ దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఒ నారాయణరెడ్డి తెలిపారు. దసరా ఉత్సవాల్లో భాగంగా 3న బాలాత్రిపుర సుందరీదేవిగా, 4న రాజరాజేశ్వరీదేవి, 5న అన్నపూర్ణాదేవి, 6న గాయత్రీ దేవి, 7న మోహిణీదేవి, 8న శ్రీ గజలక్ష్మీదేవి, 9న సరస్వతీదేవి, 10న మహిషాసుర మర్దిని, 11న లలితాదేవి రూపంలో అమ్మవారు దర్శనమిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈవేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

వైద్యశాలలో తనిఖీ

ప్రజాశక్తి-కొండపి

కొండపి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి వైద్య సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి కొండపి కమ్యూనిటీ వైద్యశాలను మంత్రి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలోని ఒపి గదులను, అత్యవసర సేవా విభాగం, ఎక్స్ రే, ఎన్‌టిఆర్ వైద్య సేవ కౌంటర్ ను, కాన్పులు, పిల్లల వార్డులను, మందుల స్టోరేజి తదితర విభాగాలు, హాజరు పట్టికలను పరిశీలించారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి నిర్వహణపట్ల మంత్రి అసంతృప్తిని వ్యక్తం చేశారు. మంత్రి వెంట ఆర్‌డిఒ సుబ్బారెడ్డి, ఆసుపత్రి సుపరింటెండెంట్ డాక్టర్ వరలక్ష్మి, తహశీల్దారు మురళి, వైద్యులు , వైద్య సిబ్బంది తదితరలుఉ పాల్గొన్నారు.

పారిశుధ్య నివారణపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి -కనిగిరి : స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగంగా కనిగిరి పురపాలక సంఘం, మెప్మా, గుడ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ ర్యాలీ మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ జెండా ఊపి ప్రారంభించారు. పురపాలక సంఘం కార్యాలయం నుంచి పామూరు బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. రామాలయం వీధి వద్ద మానవహారం చేపట్టి ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డానియేల్ జోషఫ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్,హెల్త్ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, ఎఇ కోటేశ్వరరావు, రఘు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధి రమేష్ బాబు, జిఎస్అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-మద్దిపాడు

ముఠా కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు కోరారు. మేరకు తహశీల్దారు కార్యాలయం లో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీలకు సమగ్ర చట్టం చేయాలన్నారు. కార్మిక చట్టాలను అమలు చేయాలని అన్నారు. ముఠా కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. కార్మికులు, యజమానులను భాగస్వాములను చేయాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రేట్లు నిర్ణయించి అమలు చేయాలన్నారు. 50 కేజీల బరువుకు మించకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పని భద్రత కల్పించాలన్నారు. పోటీ కార్మికుల పేరుతో పనిచేస్తున్న కూలీలను తొలగించడం ఆపాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కాశీం, ఆదిలక్ష్మి, రాజా, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

రవాణా కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు కోరారు.



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఈ మేరకు తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ రవాణా రంగంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ చలానాలు రద్దు చేయాలని, అధిక జరిమాణాలు తగ్గించాలని, లేట్ ఫీజు వసూలు చేయరాదని కోరారు. . నూతనంగా ప్రవేశపెట్టిన భారత్ న్యాయ సంహిత చట్టంలో ఉన్న 106 (1)(2) సెక్షన్ రద్దు చేయాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కాశీం, ఆదిలక్ష్మి, ఆటో యూనియన్ నాయకులు హుస్సేన్, బాషా, రవి, ఆదినారాయణ ఉన్నారు.

29న టెట్ మోడల్ పరీక్ష

ప్రజాశక్తి - రాచర్ల

రాచర్ల, గిద్దలూరు, కొమరోలు, మండలాల పరిధిలో టెట్ పరీక్ష రాసే అభ్యర్థులకు ఈనెల 29న గిద్దలూరు జిల్లా పరిషత్ గరల్స్ హై స్కూల్‌లో యుటిఎఫ్ , డివైఎఫ్, కనిగిరి టీచర్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్‌జిటి, బిఇడి అభ్యర్థులకు మ్యాథ్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టుల్లో మోడల్ టెట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, రాచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయుడు పి. రమణారెడ్డి తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు రాచర్ల మండల బాధ్యులు జి. శాయన్న 9912068881, గిద్దలూరు మండల బాధ్యులు రామచంద్రారెడ్డి 9550384897, కొమరోలు మండల బాధ్యులు కష్ణారెడ్డి 9502124305 సెల్ నంబర్లను సంప్రదించి తమపేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

పాఠశాలల వద్ద ప్రత్యేక నిఘా

ప్రజాశక్తి -కనిగిరి

ఆకతాయిల చర్యలకు చెక్ పెట్టేలా కనిగిరి పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. కనిగిరి సిఐ ఎస్.కె ఖాజావలి, ఎస్ఐ తుళ్లూరి శ్రీరామ్ ఆదేశాల మేరకు పోలీసులు పట్టణంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన సెంటర్లలో నిఘా ఏర్పాటు చేశారు. పోలీసులు ఆయా ప్రాంతాలను సందర్శించి ఆకతాయిల చర్యలను పసిగట్టి బుద్ధి చెప్పే విధంగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ తుళ్లూరు శ్రీరామ్ మాట్లాడుతూ బాలికలకు రక్షణ కల్పించడంతోపాటు వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు కషి చేస్తున్నట్లు తెలిపారు. బాలికలకు ఇబ్బంది కలిగేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలల వద్ద నిఘా కార్యక్రమంలో ఎఎస్ఐ భాస్కర రావు, పోలీసు సిబ్బంది నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

ప్రజాశక్తి - వేటపాలెం

ప్రజల్లో మూఢనమ్మకాలు తొలగించడానికి శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందని మండలంలోని పందిళ్లపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మెడబలిమి శేఖరరావు పేర్కొన్నారు. శాస్త్రీయ అధ్యయనం, శాస్త్రీయ ఆలోచన, శాస్త్రీయ ఆచరణే లక్ష్యంగా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, మేధాసంపత్తిని పెంచడానికి జెవివి ప్రతి ఏట చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పందిళ్లపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షలు బుధవారం నిర్వహించారు. హెచ్‌ఎం మెడబలిమి శేఖరరావుతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు చెకుముకి పరీక్షా పత్రాన్ని ఆవిష్కరించారు. పోటీల్లో 10వ తరగతి నుండి పృథివి ధనుస్సు, 9వ తరగతి నుండి గుంటూరు హర్ష, 8వ తరగతి నుండి బట్ట లలిత సాయి, గద్దె పావని ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. విద్యార్థులకు సైన్స్ ఉపాధ్యాయులు సివిహెచ్ భవానీదేవి బహుమతులు అందజేశారు. స్టాఫ్ సెక్రెటరి బుద్ది మోహనరావు, పి లలితాపరమేశ్వరి, ఉమ్మిటి వేణుగోపాలరావు, కె నారాయణ, జి శివశంకర్, ఎన్ నాగరాజు, కె నాగేశ్వరరావు, ఎ నిర్మల, కె సంతోషమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

చెరుకుపల్లి : చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా మండలంలోని వివిధ యాజమాన్య పాఠశాలలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు బుధవారం నిర్వహించారు. జెవివి ఆధ్వర్యంలో 34ఏళ్లగా నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా 8, 9, 10వ తరగతి విభాగాల్లో మండలంలో 950 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు జెవివి నాయకులు కాటూరి నాగేశ్వరరావు, కుంచా రామమోహనరావు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులు మండల స్థాయిలో అక్టోబర్ 1న నిర్వహించే మండల స్థాయి పోటీలకు హాజరవుతారని తెలిపారు.


చెకుముకి ప్రశ్నాపత్రం ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు


గుల్లపల్లిలో చెకుముకి సైన్స్ పోటీలకు హాజరైన విద్యార్థులు

ప్రభుత్వ వైద్యశాలకు అరుదైన గౌరవం

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) అరుదైన గౌరవం లభించింది. ఉత్తమ సేవలు అందించిన సిహెచ్‌సి జాతీయ స్థాయిలో అగ్ర భాగాన నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందినది. నేషనల్ హెల్త్ సిస్టం రీసెర్చ్ సెంటర్, మినిస్ట్రీ ఆఫ్ హెల్త్, ఫ్యామిలి వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇన్ క్వాస్ ఆధ్వర్యంలో పర్చూరు ప్రభుత్వ వైద్యశాల్లో సెప్టెంబర్ 9, 10 తేదీల్లో రెండు రోజులు పాటు సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో 83.47 శాతం స్కోర్ సాధించి జాతీయ స్థాయిలో నిలిచింది. జిల్లాలో అరుదైన అవకాశాన్ని పర్చూరు సిహెచ్‌సి దక్కించుకుంది. ఎమర్జెన్సీ, ఓపి ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్, ల్యాబ్, ఫార్మసీ, క్లీన్ అండ్ గ్రీన్, ఆపరేషన్ థియేటర్ సేవలు, యాక్సిడెంట్ కేసులు సేవల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ గుర్తింపు అందించింది. గుర్తింపు సాధించిన వైద్యశాలకు కేంద్రం నిధులు మంజూరు చేయనున్నది.


పర్చూరు సిహెచ్‌సి భవనం, ఇన్‌సెట్లో గత టిడిపి ప్రభుత్వంలో భవనం ప్రారంభిస్తున్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

జార్ఖండ్ బయలుదేరిన రాష్ట్ర ఖోఖో జట్టు

ప్రజాశక్తి - పంగులూరు

ఈనెల 28నుండి అక్టోబర్ 3వరకు జార్ఖండ్‌లోని షిండిగా పట్టణంలో జరిగే అండర్ -14 సబ్ జూనియర్ జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ బాలుర జట్టు బుధవారం పంగులూరు నుండి బయలుదేరి వెళ్లింది. ఈ జట్టు గత పది రోజులుగా స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి, నారాయణమ్మ జూనియర్ కళాశాల్లోని ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో శిక్షణ పొందారు. స్థానిక పెద్దలు సహకారం, ఎస్ఆర్ఆర్ అకాడమీ సహకారంతో శిక్షణ నిర్వహించామని రాష్ట్ర ఖో ఖో కార్యదర్శి, కళాశాల పిడి మేకల సీతారామరెడ్డి బుధవారం తెలిపారు. శిక్షకు అంతర్జాతీయ క్రీడాకా రుడు, అదిలాబాద్ పోస్టల్ అసిస్టెంట్ శివారెడ్డి, బాపట్ల జిల్లా డీఎస్ఎ కోచ్ జె పౌలు శిక్షణ ఇచ్చారని ఖో ఖో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుర్ర భాస్కరరావు, బి కాశీ విశ్వనాథరెడ్డి తెలిపారు. బాలికల జట్టుకు కృష్ణా జిల్లా యలమర్రు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో శిక్షణ జరిగిందని తెలిపారు. బాలికలకు కోచ్‌లుగా పిఎస్ సోమేశ్వరరావు, డి రాజ్ కుమార్ వ్యవహరించారని తెలిపారు. ఈ రెండు జట్లకు స్పోర్ట్స్ కిట్లను అందించినట్లు తెలిపారు. బాలికలకు మేకల జయరామిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మేకల సీతారామిరెడ్డి, మేకల ఉషారాణి రూ.25వేల విలువైన కిట్లను బహూకరించారు. బాలుర జట్టుకు మేకల జయరామిరెడ్డి జ్ఞాపకార్థం వారి మనవడు మేకల ప్రియదర్శన్‌రెడ్డి (యుఎస్ఎ) మేకల రవీంద్రనాథ్‌రెడ్డి (ఇంకొల్లు అడ్వకేట్) రూ.25వేల విలువైన స్పోర్ట్స్ కిట్లను బహూకరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, జడ్పిటిసి రాయిని ప్రమీల వెంకట సుబ్బారావు, చిలుకూరి వీరరాఘవయ్య, జాగర్లమూడి సుబ్బారావు, ప్రిన్సిపాల్ మేకల ఉషారాణి, పీడీ మేకల సీతారామరెడ్డి, కోచ్‌లు జె పౌల్, శివారెడ్డి, జిల్లా ఖో ఖో అసోసియేషన్ ట్రెజరర్ కె హనుమంతరావు, పిడిలు వి రఘుబాబు, బి రమాదేవి, మేనేజర్ ఎస్‌కె అహ్మద్ పాల్గొన్నారు.


ఖోఖో క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేస్తున్న దృశ్యం

రాష్ట్ర ఖో ఖో బాలుర జట్టు

జాతీయస్థాయి ఖో ఖో పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల వివరాలను సీతారామిరెడ్డి తెలిపారు. వీరిలో ప్రకాశం జిల్లా నుండి డి బాజీవలి, కె వెంకట సాయి, వి సాగర్, వి నారాయణరెడ్డి, ఎ శ్రీనివాస్, పి వెంకటేశ్వర్లు, అనంతపురం జిల్లా నుండి పి జ్యోతిరాము, కృష్ణా జిల్లా నుండి ఎన్ భవాని శంకర్, శ్రీకాకుళం జిల్లా నుండి డి రవి, తూర్పుగోదావరి జిల్లా నుండి ఎస్ వీరేంద్ర, గుంటూరు జిల్లా నుండి బి రామన్ పాల్, కర్నూలు జిల్లా నుండి ఆర్ బాలాజీ, విశాఖపట్నం జిల్లా నుంచి టి శ్రుతిక్ సాయి, చిత్తూరు జిల్లా నుండి ఎస్ బద్రీనాథ్, నెల్లూరు జిల్లా నుండి ఎం గౌతమ్ ఎంపికైనట్లు చెప్పారు. ఈ టీంకు కోచ్‌లుగా శివారెడ్డి, జె పౌల్, మేనేజర్‌గా ఎస్‌కె అహ్మద్ వ్యవహరిస్తారని తెలిపారు.



బహుమతులు అందజేస్తున్న డాక్టర్ సి సుబ్బారావు

ఫార్మసిస్ట్స్ దినోత్సవం

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఫార్మసి కాలేజీలో ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రెటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. సభలో ప్రిన్సిపాల్ వివి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యున్నత వృత్తుల్లో ఫార్మసి మూడో స్థానంలో ఉన్నట్లు తెలిపారు. అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలను గడించిన వృత్తని తెలిపారు. ఔషదాల పరిశోధన, తయారీ, పంపిణీల్లో ఫార్మసిస్ట్ ప్రధానమైనదని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య అవసరాలను తీర్చటం ఫార్మసిస్టుల ప్రధాన కర్తవ్యమని తెలిపారు. కళాశాల ఆలివ్ డైరక్టర్ సి సుబ్బారావు మాట్లాడుతూ ఔషదాల ఔన్నత్యాన్ని తెలిపారు. ప్రకృతిలో అన్నింటిలో ఔషద గుణాలు ఉన్నాయని అన్నారు. ఫార్మసిస్టుల ఔన్నత్యాన్ని వివరించారు. విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి, ఎంకె చైతన్య ప్రసాద్ పాల్గొన్నారు.


కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న మురళీమోహన్

సోషల్ స్టడీస్‌లో పాఠాలు తగ్గించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నూతనంగా మారిన 10వ తరగతి సోషల్ స్టడీ సిలబస్‌లో ఎక్కువగా ఉన్న పాఠ్యాంశాలు తగ్గించాలని కోరుతూ ఎపి ఎస్ఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గుర్రం మురళీ మోహన్ విద్యా శాఖ కమిషనర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారిన 10వ తరగతి సోషల్ స్టడీస్ సిలబస్‌లో పాఠ్యాంశాలు ఎక్కువగా ఉన్నాయని, సిలబస్ తగ్గించాలని, రోల్‌తో సంబంధం లేకుండా 9, 10వ తరగతులకు ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించాలని నవంబర్ 26న సాంఘ్యిక దినోత్సవం రోజున ప్రకటించాలని కోరారు. తెలుగు మీడియం కూడా కొనసాగించాలని కోరారు. 117జీఓ వల్ల ప్రాథమిక, ఉన్నత పాఠశాల్లో కలపడం వలన 3 నుండి 10 వరకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బోధిస్తున్నారని తెలిపారు. 117 జీఓ రద్దు చేయాలని కోరుతూ ఈ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. మహిళ అధ్యక్షురాలు ఎస్‌కె సైదున్నిసా బేగం, ఎం శేషు బాబు పాల్గొన్నారు.


అంగన్‌వాడి సెంటర్లో పౌష్టిక ఆహార మహోత్సవాలు

పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యం

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని చిన్న పులివర్రు అంగన్‌వాడి కేంద్రంలో పౌష్టికాహార మహోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ దోనేపూడి సెక్టర్ సూపర్వైజర్ నాగరాజు కుమారి మాట్లాడుతూ గర్భిణీలు పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని తెలిపారు. పౌష్టికాహారం తీసుకుంటే తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భిణీలకు జాగ్రత్తలు చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.


సజ్జాపురం మాజీ సర్పంచి తేల్లప్రోలు కనకమ్మకి నివాళు లర్పిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

మాజీ సర్పంచి కనకమ్మకు నివాళి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని సజ్జాపురం తెలుగుదేశం నాయకుడు తేల్లప్రోలు వెంకట్రావు మాతృమూర్తి మాజీ సర్పంచి తేల్లప్రోలు కనకమ్మ (80) మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ సజ్జాపురం గ్రామానికి వెళ్ల కనకమ్మ మృతదేహానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. కనకమ్మకు భర్త, ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రెండు దఫాలుగా సర్పంచిగా గెలిచి గ్రామంలో సీసీ రోడ్లు, అభివృద్ధి పనులు చేయించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తేల్లప్రోలు రమేష్, దుద్దేల గాలెయ్య, చింతా రామారావు, అట్లా పెద్ద వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఏల్చూరు వాసికి నంది జాతీయ పురస్కారం

ప్రజాశక్తి - సంతమాగులూరు


వినుకొండ లింగాచారి

మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన వినుకొండ లింగాచారికి తెలుగు వెలుగు నంది జాతీయ పురస్కారం లభించింది. జిల్లాలో వడ్రంగి శిల్పకళా రంగంలో విశిష్టమైన కృషికి గాను ఈనెల 15న గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి, తెలుగు భాష దినోత్సవ సందర్భంగా న్యూఢిల్లీ నేషనల్ ఆర్గనైజేషన్ ఈ అవార్డును అందజేశారు. అవార్డు అందుకున్న లింగాచారికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.


సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని కృష్ణనగర్ గ్రామం వరద ముంపుకు గురైంది. గ్రామంలో బాధితులకు సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలకు నిత్యవసర సరుకులు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా తోకలవానిపాలెం సర్పంచ్ టి కృష్ణమోహన్ మాట్లాడుతూ అమెరికాలో స్థిరపడిన మన రాష్ట్రానికి చెందిన వాళ్ళ సహృదయ ఫౌండేషన్ ఏర్పాటు చేసి పేదలు, వెనుకబడిన తరగతులకు చెందిన వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో కూడా సహృదయ ఫౌండేషన్ ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు తమ వంతు సహాయం చేశారని అన్నారు. ప్రస్తుతం వరదల్లో నష్టపోయిన వాళ్లను ఆదుకోవడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జి శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి సుబ్బారావు, వాగోలు ఏసు, కృష్ణారావు, బైరేగి పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు పంచాయతీ పరిధిలో గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఈ పి ఏడుకొండలరావు బుధవారం తెలిపారు. ఈ అసౌకర్యాన్ని ప్రజలు, వినియోగదారులు విద్యుత్తు సిబ్బందికి సహకరించాలని కోరారు.

సిపిఎం సభ్యుడు ప్రసాద్ మృతి

ప్రజాశక్తి-నాగులప్పలపాడు

మండల పరిధిలోని నిడమానూరు గ్రామానికి చెందిన సిపిఎం సభ్యుడు, గ్రామ మాజీ శాఖా కార్యదర్శి ఊదరగుడి ప్రసాద్ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మతి చెందారు. ఈ విషయం గురించి తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రసాద్ భౌతికకాయాన్ని బుధవారం సందర్శించారు. ప్రసాద్ భౌతిక కాయంపై సిపిఎం జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ప్రసాద్ మతి సిపిఎంకు, ప్రజా పోరాటాలకు తీరని లోటని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రసాద్ 1996లో సిపిఎంలో సభ్యుడి చేరినట్లు తెలిపారు. అప్పటి నుంచి ప్రజాపోరాటాల్లో చురుకైన పాత్ర పోషించారన్నారు. గ్రామంలో మద్యం షాపు ఉండటం వల్ల పేదకుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆషాపు ఉండడానికి వీలులేదని తీసివేసేంత వరకూ పోరాటం నిర్వహించారన్నారు.కూలీ పోరాటాలు, భూ పోరాటాలు ,కౌలు రైతుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ పోరాటం నిర్వహించారన్నారు. తద్వార ప్రజల్లో మంచి గుర్తింపు పొందారన్నారు. సిపిఎం మండల కమిటీలో పనిచేసినట్లు తెలిపారు. తవనం చెంచయ్య సంతనూతలపాడు ఎమ్మెల్యే ఉన్న సమయంలో ఆయనతో కలిసి పనిచేస్తూ గ్రామంలోని సమస్యలను ఆయన దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసేవారని తెలిపారు. అనేక పోరాటాలు నిర్వహించి ప్రజల మన్నలు పొందిన ప్రసాద్ మరణించటడం బాధాకరమని, వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు నివాళలర్పించిన వారిలో సిపిఎం కంట్రోల్ కమిషన్ చైర్మన్ ,రాష్ట్రకమిటీ సభ్యులు జాలా అంజయ్య,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జె. జయంతిబాబు, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె. మాబు, సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీకాంత్ , నాయకులు జి.బసవపున్నయ్య, చీరాల ప్రభుదాస్ ,కాకాని సుబ్బారావు, రావెళ్ళ వెంకట్రావు, యు.వెంకటేశ్వర్లు, జె.సంజీవ తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు



ప్రసాద్(ఫైల్)

టిడిపి నేత వెంకటరామిరెడ్డి మృతి

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండల పరిధిలోని పందువ నాగులవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కేసరి వెంకటరామిరెడ్డి మంగళవారం రాత్రి అనారోగ్యంతో మతి చెందారు. ఈ విషయ గురించి తెలుసుకున్న కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వెంకటరామిరెడ్డి పార్థివ దేహాన్ని బుధవారం సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ వెంకట్రామిరెడ్డి మూర్తి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని తెలిపారు. వెంకట్రామిరెడ్డి సోదరుడు కేసరి రమణారెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో కనిగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు శ్యామల కాశిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి,టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి గోనా ప్రతాప్, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, జిల్లా మాజీ జడ్‌పి కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, ఎంపిటిసి చిలకల వెంకటేశ్వర రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు కర్నాటి భాస్కర్ రెడ్డి, కొండు భాస్కర్ రెడ్డి,యేరువా చెంచిరెడ్డి, సందడి మస్తాన్ రెడ్డి,బత్తుల నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

ఉపాధి హామీ పనుల్లో అక్రమాలను నియంత్రించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. సిఎస్‌పురం సచివాలయం వద్ద ఉపాధి హామీలపై సామాజిక తనిఖీ గ్రామ ప్రజా వేదిక సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023 -24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బందం తనిఖీ చేసిన అంశాలను డిఆర్‌పిలు చదివి వినిపించారు. సిఎస్‌పురం పంచాయతీలో 48 పనులు చేపట్టగా అన్ని పనులలోను అక్రమాలు చోటు చేసుకున్నట్లు డిఆర్‌పిలు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శ్రీరామ్ పద్మావతమ్మ, ఉప సర్పంచి నరసయ్య, టిడిపి నాయకులు మన్నెపల్లి శ్రీనివాసులు, బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రి, గ్రంధి హేమసుందరం, పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్, సామాజిక తనిఖీ ఎస్‌ఆర్‌పి వెంకటేశ్వరరావు, ఏపీఓ వాక్యావతి, టిఎలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాగర్ నీటి సాధన కోసం సమైక్య ఉద్యమం

రైతు, రైతు కూలీ, వ్యవసాయ కార్మిక సంఘాల సదస్సు పిలుపు

ప్రజాశక్తి-కొండపి


ముసికి సాగర్ నీరు విడుదల చేసే వరకూ సమైఖ్య ఉద్యమం సాగించాలని రైతు, రైతు కూలీ, వ్యవసాయ కార్మిక సంఘాల సదస్సు తీర్మానించింది. రాయపాటి వెంకటరావు పొగాకు బ్యారెన్ వద్ద ఒక టిఎంసి సాగర్ నీరుతో రామతీర్థం జలాశయం నింపి అలుగు ద్వారా ముసికి నీరు విడుదల చేయాలని కోరుతూ బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలను వేదిక మీదకు రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పరిటాల కోటేశ్వరరావు ఆహ్వానించారు. సదస్సుకు అధ్యక్షులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కెజి. మస్తాన్, రైతు సంఘం నాయకులు ఆర్. లక్ష్మి వ్యవహరించారు. ఈ సదస్సులో రైతు సంఘం జిల్లా కార్యదర్శులు పమిడి వెంకటరావు, కె.వీరారెడ్డి మాట్లాడుతూ ముసికి సాగర్ నీరు ఇచ్చి రైతులు పంటలు వేసుకునేందుకు సహకరించాలన్నారు. ప్రకాశం జిల్లాకు నైరుతి రుతుపవనాలు, ఈశాన్య రుతుపవనాలు అందుబాటు కావని, ఫలితంగా కరువు వరదలు తాండవిస్తున్నట్లు తెలిపారు. వర్షాలు సరిగా పడక గడచిన 54 సంవత్సరాలలో 30 ఏళ్ల పాటు దుర్భిక్ష పరిస్థితి ఏర్పడినట్లు తెలిపారు. ప్రత్యేకంగా కొండపి నియోజకవర్గంలో శాశ్వత నీటి వనరులు లేవని తెలిపారు. అందువల్ల ముసికి సాగర్ నీరు శాశ్వతంగా ఇచ్చి ఈ ప్రాంత ప్రజల సాగు, తాగునీటి అవసరాలు తీర్చాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్టి పాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కారుమంచి మేజర్‌ను పొడిగించాలని కోరారు. రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి సిరిగిరి లలిత కుమారి మాట్లాడుతూ పాలకులు చిత్తశుద్ధితో సాగునీటిని అందించాలఅన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ముసి నది పరివాక ప్రాంత్లాల్లోని గ్రామాల వద్ద చెక్ డ్యాంలు నిర్మించాలని కోరారు.కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్‌కె. మాబు మాట్లాడుతూ గుండ్లకమ్మ ప్రాజెక్టు కు ఐదు టిఎంసిల నీటిని ఇస్తున్నట్లుగానే ముసికి కూడా నీరు ఇవ్వాలని కోరారు. తెలుగు రైతు నాయకులు కొల్లూరి బాలయ్య మాట్లాడుతూ ఈ ఉద్యమాన్ని ఇంతటితో ఆగకుండా ముసికి నీరు ఇచ్చేవరకు కొనసాగించాలని కోరారు. సభలో రంగా కిసాన్ సంస్థ సభ్యులు నన్నూరి నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జె. జయంతి బాబు, రైతు కూలీ సంఘం నాయకులు వెంకటరావు, నాగరాజు, నాంచార్లు, ముప్పరాజు చెంచయ్య, కొల్లూరి వెంకటేశ్వర్లు, మల్లెల పెద్ద పేతురు, ముప్పరాజు చిన్న బ్రహ్మయ్య, వేజెండ్ల సింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీను, కొమ్మినేని నాగేశ్వరరావు, వి.మోజెస్ మాట్లాడారు. ఈ కారక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

మంత్రి స్వామి, కలెక్టర్‌కు వినతి

తహశీల్దారు కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మంత్రి శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి , కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి ముసి నదికి సాగర్ నీరు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దీంతో స్పందించి మంత్రి స్వామి మూసి పరివాహ ప్రాంతంలోని గ్రామాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం, నీటిపారుదల శాఖ మంత్రి, అధికారులతో సంప్రదించి ఒక టిఎంసి నీరు ముసికి విడుదల చేసేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు



కలెక్టర్, మంత్రికి వినతి పత్రాలు అందజేస్తున్న నాయకులు

వరద బాధితుల కోసం రూ.2 లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

విజయవాడ వరద బాధితుల సహాయార్థం టంగుటూరు మండలం ఎం. నిడమనూరు గ్రామస్తులు రెండు లక్షల నగదును విరాళంగా సేకరించారు. దామచర్ల సత్య ఆద్వర్యంలో రూ.2 లక్షల చెక్కును అమరావతిలోని సచివాలయంలో సిఎం చంద్రబాబుకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు టిడిపి నాయకులు బోడపాటి అంజి బాబు, కాకుమాని శ్రీనివాసరావు, కాకుమాని సుబ్బారావు, పిడుగురాళ్ళ సురేష్, కాకుమాని సురేష్, పుచ్చకాయల వాసు, పద్దులూరి మధు, పిడుగురాళ్ళ నరశింహం, మన్నెం ఆదినారాయణ పాల్గొన్నారు.

గిద్దలూరు : విజయవాడ వరద బాధితుల సహాయార్థం కంభం మండల మాజీ సైనికులు తమవంతు ఆర్థిక సాయం అందించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి రూ 1,30,000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సైనికులను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల సంఘం నాయకులు ఎస్. వేణుగోపాల్, పుల్లయ్య, పోలయ్య, అంకయ్య, బాలకష్ణ, రంగయ్య, పాండు రంగయ్య, చిన్నయ్య, ెన్నకేశవులు, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-కొండపి

కొండపి పంచాయతీ కార్యదర్శి బిళ్లా అంకయ్యపై గ్రామస్తులు కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలపై కార్యదర్శి దృష్టి సారించడం లేదని, సంవత్సరాల తరబడి నుంచి పారిశుధ్యంపై పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. కార్యదర్శి పంచాయతీ నిధులు స్వాహా చేస్తూ పారిశుధ్య కార్యక్రమాలకు మంగళం పలికారని తెలిపారు. పారిశు ధ్య పనులు సక్రమంగా నిర్వహించక పోవడంతో దోమలు వ్యాప్తి ప్రజలు వ్యాధుల బారీనపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు విషజ్వరాలతో గ్రామస్థులు బాధపడున్నట్లు తెలిపారు. కార్యదర్శిపై తగు చర్యలు తీసుకొని పారిశుధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పోషకాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి-సిఎస్.పురం

చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దేవకపవరం తెలిపారు. మండల పరిధిలోని పెదరాజుపాలెం అంగన్‌వాడి కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తప్పక పోషకాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, సిబ్బంది అఖిల్, వెంకటేశ్వర్లు, మస్తానమ్మ, సురేష్, అంగన్‌వాడీలు నాగమణి, సునీత, రేఖ, సుశీల, లక్ష్మి, ఆయాలు విజయాలీల, రమణమ్మ, ఎంపియుపి స్కూలు ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ, నరసయ్య, భార్గవి తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐను సన్మానిస్తున్న నాయకులు

ఎస్ఐకు సన్మానం


ప్రజాశక్తి- సిఎస్‌పురం

సిఎస్‌పురం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఆర్. సుమార్‌ను వి. బై లు గ్రామానికి చెందిన పలువు నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కలిపి సన్మానించారు. ఎస్ఐను సన్మానించిన వారిలో వి.బైలు మాజీ సర్పంచులు ఎన్‌సి.మాలకొండయ్య, సారె వెంకటసుబ్బయ్య జామకాల ఓబయ్య, వెంకటేశ్వర్లు నాగిశెట్టి శ్రీను తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో 'ఇది మంచి ప్రభుత్వం'

ప్రజాశక్తి- మద్దిపాడు

ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులలో అనేక మంచి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే బిఎన్. విజయ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని బసవన్నపాలెం గ్రామంలో ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బసవన్నపాలెం గ్రామంలో సైడ్ డ్రైన్స్, సీసీ రోడ్డుస్ స్ట్రీట్ లైట్స్,నీళ్లు, ఇల్లు సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం కషి చేస్తాననని తెలిపారు. అనంతరం ఇంటి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర పరిశీలకులు చౌటా శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, గ్రామ అధ్యక్షులు కొప్పోలు విశ్వనాథం, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మండవ రంగారావు తహశీల్దారు సజన్, ఎంపిడిఒ శ్రీనివాసరావు, నాయకులు అబ్బూరి శేషగిరిరావు,రెబ్బవరపు ప్రభాకర్ రావు,మండవ గోవిందరాజులు, ఆర్ల రామాంజనేయ ప్రసాద్,ఆర్ల శివరాం,నల్లూరి కష్ణారావు, మండవ లక్ష్మీనారాయణ, మండవ గోపి,మండవ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయకుమార్

దర్శి :మండల కేంద్రమైన తాళ్లూరు ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ వందరోజుల కూటమి పాలనలో ప్రజల ఎంత సంతప్తిగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలను అడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మెడికల్ క్యాప్ కొనసాగింపులో భాగంగా ప్రతినెలా ఓ మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. అక్టోబర్ 6న దొనకొండలో మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కారక్రమంలో ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పెద్దారవీడు : పేదల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరీక్షన్‌బాబు తెలిపారు. మండలంలోని సుంకేసుల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గుడ్డేపోగు రమేష్, ఎంపీటీసీ భూతపాటి అబ్రవతి, ఎంపిడిఒ రాజకుమార్, తహశీల్దార్ శైలేంద్రకుమార్, ఎంఇఒలు శ్రీనివాసులు, మల్లికార్జున్, వెటర్నరీ డాక్టర్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు : అర్ధవీడు మండలం యాచవరం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడినట్లు తెలిపారు. కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పతరువు లాంటిదన్నారు. తొలుత ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కారుమంచి పీరయ్య, ఎంపిడిఒ జగదీశ్, తహశీల్దారు విజయ్ కుమార్, జడ్‌పిటిసి చెన్ను విజయ, టిడిపి మండల అధ్యక్షుడు బండ్లమూడి ఆంజనేయులు, బోయపాటి వెంకటేశ్వర్లు, మార్నెని శ్రీనివాసులు పాల్గొన్నారు.

టంగుటూరు :మండల పరిధిలోని జయవరం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి గ్రామ అధ్యక్షుడు యరమోసు సుధాకర్ బాబు మాట్లాడుతూ 100 రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మల్లవరపు పేరమ్మ, టిడిపి నాయకులు కొల్లా వెంకటేశ్వర్లు, చుండి భాస్కర్, గ్రామ పెద్దలు మల్లవరపు జయరామి రెడ్డి, కూటమి నాయకులు, గ్రామ సచివాలయ సెక్రటరీ పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

ప్రజాశక్తి-సిఎస్.పురం

పెదరాజుపాలెంలో నిర్వహించిన మండలస్థాయి స్కూల్ గేమ్స్‌లో ప్రతిభ చూపిన సి.నాగులవరం పాఠశాల విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్ నాయబ్‌రసూల్‌ను ప్రధానోపాధ్యాయులు ఎం.కుమారి, ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు. ఆటల వల్ల శారీరక సామర్థ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపాఉరు. సి.నాగులవరం బాలికల అండర్-17 కబడ్డీలో విజేతలుగా నిలిచారు. కబడ్డీ అండర్-14 విభాగంలో, ఖోఖో అండర్-17 విభాగంలో రన్నర్స్ అప్‌గా నిలిచారు. బాలుర అండర్-17 ఖోఖో విభాగం, వాలీబాల్ అండర్-14 విభాగంలో రన్నర్స్‌గా నిలిచారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి- రాచర్ల

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ చూపి రాచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ చెందిన నలుగురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్ నాయక్ తెలిపారు. ఆరవీటి వెంకటేశ్వర్లు, కొండబోయిన తిరుమలేష్ , చిక్కుడు పవన్, రంగస్వామి అనే విద్యార్థులు మండల నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ కనపరచి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రామ్ నాయక్, ఉపాధ్యాకులు అభినందించారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి-కొనకనమిట్ల : మండల పరిధిలోని గొట్లగట్టు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గతేడాది పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన పదో తరగతి విద్యార్థులకు జ్ఞాపికలు, పశంస పత్రాలను మార్కాపురానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రాంభూపాల్‌రెడ్డి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 బరిగే నరసింహారావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రామ్‌భూపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఆర్.సురేఖ, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- వెలిగండ్ల : మండల పరిధిలోని గండ్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి ఎస్‌సి నాయకుడు మల్లెల అంకయ్య ఇటీవల గుండెపోటుతో మతి చెందాడు. బాధిత కుటుంబానికి టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శి గోనా ప్రతాప్ ఆధ్వర్యంలో రూ.50 వేల నగదును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంకయ్య మతి టిడిపికి తీరని లోటని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల ఎస్‌సి సెల్ అధ్యక్షుడు గోనా వెంకటయ్య, కోన ర్న బాసు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిసి కేశవరావు

ఇసుక కొరత తీర్చాలని నిరసన

ప్రజాశక్తి- కనిగిరి : ఇసుక కొరతను నివారించాలని కోరుతూ కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని నాజ్ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మికులు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పిసి. కేశవరావు మాట్లాడుతూ భవన నిర్మాణాలకు అవసరమైన మేరకు ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కార్యక్రమాలను యథావిధిగా చేపట్టాలని కోరారు. నియోజకవర్గ కేంద్రాల్లో ఇసుక పాయింట్లు ఏర్పాటు చేసి సరఫరా చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటియు కషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, భవన నిర్మాణ రంగ కార్మికుల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

వాలిచర్లలో ఆర్‌ఒ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండల పరిధిలోని వాలిచర్ల గ్రామంలో మల్లెల వెంకటసుబ్బారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు మల్లెల వెంకటరెడ్డి, మనవడు తిండి రాజారెడ్డి తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆర్‌ఒ వాటర్ ప్లాంట్‌ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫ్లోరిన్ వ్యాధితో ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించడం గొప్ప విషయమన్నారు. . తొలుత స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మల్లల వెంకటసుబ్బారెడ్డి జ్ఞాపకార్థం వాటర్ బాటిల్స్ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి గాయం తిరుపతిరెడ్డి,రఘునాథ కాశిరెడ్డి, దొడ్డి చింతల సర్పంచి సానికొమ్ము బ్రహ్మారెడ్డి, గాయం రామిరెడ్డి, మువ్వా రంగ సాయి యాదవ్, చీకటి వెంకటసుబ్బయ్య, కత్తి తిరుపాల్, కుందూరు నారాయణరెడ్డి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, రాజా రామిరెడ్డి,కూరాకు బాలనారాయణ, పెంచికల రామకష్ణ,క త్తి కిషోర్, విద్య కమిటీ చైర్మన్ కాసిం వలి, ఎంఇఒ-2 రమణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆర్‌ఒ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ఆర్థిసాయం

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కోసం టిడిపి అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు తమ వంతు ఆర్థిక సహకారాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి అందజేశారు. తమ్మనేని శ్రీనివాసులురెడ్డి రూ. 15 వేలు, షేక్ ఫిరోజ్ రూ. 15 వేలు, నీలిశెట్టి అంజయ్య రూ.10 వేలు, ముత్తుముల రమణారెడ్డి రూ.10 వేలు, ఐవి.నారాయణ రూ.10 వేలు,చింతలపూడి తిరుపాలు రూ.5వేలు, తమ్మినేని వెంకట్ రెడ్డి రూ.10 వేలు,అహమ్మద్ రూ.10వేలు, భోగసముద్రం రామ సుబ్బారెడ్డి రూ.10 వేలు, సూరసాని హజరత్ రెడ్డి రూ. 5 వేలు,బత్తుల బాలయ్య రూ.5 వేలు, నాగార్జున యాదవ్ రూ.10 వేలు, బేరి అంజి రెడ్డి రూ.10 వేలు కలిపి మొత్తం రూ1,25,000 అందజేశారు.

వైసిపిని వీడే ప్రసక్తే లేదు : తాటిపర్తి

ప్రజాశక్తి-శింగరాయకొండ

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తనను జనసేన పార్టీలోకి రావాలనికోరారని, అవసరమైతే రాజకీయాలైనా మానేస్తానని, వైసిపిని, జగన్మోహన్ రెడ్డిని వదిలి జనసేనలోకి వచ్చేలేదని తాను చెప్పినట్లు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం శింగరాయకొండకు వచ్చిన అయన ప్రజాశక్తితో మాట్లాడారు. బాలినేని శ్రీనివాసరెడ్డి తనను జనసేనలోకి రావాలని తనతో కలిసి నడవాలని కోరినట్లు తెలిపారు. తాను మాత్రం వైసిపిలోనే ఉంటారని చెప్పానన్నారు. వైసిపి జిల్లా అధ్యక్ష పదవి వాస్తవంగా తనకు రావాల్సి ఉందన్నారు. అందరూ తన వైపే ఉన్నారని తెలిపారు. అయితే బాలినేని శ్రీనివాస్ రెడ్డికి సన్నిహితంగా ఉంటున్నాన్న ఉద్దేశంతో తన అధ్యక్ష పదవి రాలేదని ఆయన వివరించడం జరిగింది. దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి పదవి ఇవ్వడం వల్ల జిల్లాలో పార్టీ అభివద్ధి చెందుతుందని తెలిపారు. తాను రానున్న ఐదేళ్లు ప్రజల కోసం పోరాటాలే తప్ప పార్టీ మారే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు.



విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

కొండపి నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ శింగరాయకొండ గవర్నమెంట్ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించారు. కొండపి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల పరిధిలోని ప్రభుత్వ, మరియు ప్రైవేటు పాఠశాలల, విద్యార్థిని, విద్యార్థులకు క్రీడలు, సెలక్షన్స్ నిర్వహించారు. సెలక్షన్స్‌కు కొండపి, జరుగుమల్లి, టంగుటూరు, మర్రిపూడి, పొన్నలూరు, శింగరాయకొండ మండలాలకు చెందిన 300 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఎంఇఒ కత్తి శ్రీనివాసరావు క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొండపి నియోజకవర్గ స్కూలు గేమ్స్ కోఆర్డినేటర్ తుల్లిబిల్లి అశోక్ బాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, పీడీ శంకర్‌రావు, పీడీలు చిరంజీవిరెడ్డి, ఎన్‌టి. ప్రసాద్, జంషీర్, మోహన్, మురళి, సుల్తాన్, ప్రభాకర్, శ్రీను, చంద్రశేఖర్, జయలక్ష్మి, అరుణ, ఉష, లావణ్య, కిరణ్, శ్రీదేవి, రమేష్ పాల్గొన్నారు.

స్వరాజ్యలక్ష్మికి ఘన నివాళి

ప్రజాశక్తి-శింగరాయకొండ : శింగరాయకొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసి ఉద్యోగ వివరణ చేసిన మెడికల్ హెల్త్ సూపర్ వైజర్ పెరికల స్వరాజ్యలక్ష్మి మృతి తీరని లోటని పలువురు వక్తలు తెలిపారు. స్థానిక కందుకూరు రోడ్డు వద్ద స్వరాజ్యలక్ష్మి సంతాప సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, వైసిపి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి స్వరాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో షేక్ లియాఖత్, శీలం రాము, సవలం కోటేశ్వరరావు, షేక్ ఖరీం, మాజీ సర్పంచి చుక్కా కిరణ్‌కుమార్, చొప్పర వెంకన్న, పెరికల సునీల్ తదితరులు ఉన్నారు.

బూచేపల్లికి అభినందనలు

ప్రజాశక్తి -కనిగిరి

ప్రకాశం జిల్లా జడ్‌పి చైర్‌పర్సన్‌గా బూచేపల్లి వెంకాయమ్మ మూడు సంవత్సరాల పదవీ కాలాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారు.నాల్గో వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా వెంకాయమ్మను కనిగిరి జడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి, వెలిగండ్ల జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి బుధవారం ఒంగోలులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా వందరోజుల పాలన

బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని పోతుమర్రు గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. శాసన సభ్యులు నక్కా ఆనందబాబు, ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడారు. గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి 100 రోజుల పాలనలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పనులను వివరించారు. ప్రభుత్వంపై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాత్రనకా, పగలనకా విజయవాడ వరదల్లో తిరిగి ప్రజలకు అందుబాటులో సేవలు అందించారని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని అధికారులు, ఎంఎల్ఎలు, ఎంపీలు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలకు దగ్గరుండి సహాయక చర్యలు చేపట్టారని అన్నారు. ఎంఎల్ఎ నక్కా ఆనందబాబు మాట్లాడుతూ రూ.11లక్షల కోట్లు అప్పులు చేసి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఆరోపించారు. ఆ సంక్షోభాన్ని ఎదుర్కొంటూ సంక్షేమం అందిస్తూ రాష్ట్ర పునర్నిర్మాణ పనులను చేపడుతున్నట్లు చెప్పారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలనే సంకల్పం ఉంది కాబట్టే అధికారంలోకి రావడానికి మూడు నెలల ముందు నుండే పెన్షన్ రూ.4వేలు అమలులోకి తెచ్చి అధికారంలో వచ్చిన వెంటనే మూడు నెలలు అదనంగా ఇవ్వాల్సి రూ.3 వేలు, జూన్‌నెల నుండి ఇస్తామన్న రూ.4వేలు కలిపి రూ.7 వేలు ఒకేసారి ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. వాలంటీర్లు లేకపోతే జగన్మోహన్‌రెడ్డి పెన్షన్ ఇవ్వలేమన్నప్పటికీ తొలిరోజే 99.2శాతం పెన్షన్లు లబ్దిదారుల ఇళ్లవద్దకు వెళ్లి ఇచ్చినట్లు తెలిపారు. 31నే పెన్షన్లు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వనిదేనని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంతో మంత్రి లోకేష్ శ్రమిస్తున్నాడని చెప్పారు. పరిశ్రమలు తీసుకురానున్నట్లు తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో తీసుకొచ్చిన కంపెనీలు కూడా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే పారిపోయాయని గుర్తు చేశారు. కాసులకి కక్కుర్తి బడి కంపెనీలను బెదిరించి పారిపోయేలాగా చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లోకి కూడా గంజాయి తీసుకొచ్చి యువ జీవితాలను నాశనం చేసిన వ్యక్తి జగన్మోహనరెడ్డని ఆరోపించారు. టిడిపి అధ్యక్షులు జొన్నలగడ్డ విజయబాబు, జనసేన ఇన్‌ఛార్జి ఊసా రాజేష్, డిఆర్డిఎ పిడి, తహశీల్దారు సుశీల పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్

పంగులూరు : ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందించేందుకు అధికారులు ప్రజలతో మమేకమై పని చేయాలని చీరాల ఆర్‌డిఒ జి సూర్యనారాయణరెడ్డి అన్నారు. ఇందుకోసమే 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మండలంలోని ముప్పవరం సచివాలయం వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అధికారులు ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొని, ఆ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు వివరించాలని అన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేదాకా పట్టుబట్టి పనిచేయించుకోవాలని సూచించారు. ఇందుకోసం అధికారులకు అర్జీ రూపంలో సమస్యలు వివరించాలని కోరారు. ప్రజల వద్దకు పరిపాలన తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం తీసుకుందని చెప్పారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎక్కడా చిన్న లోపం జరగకుండా పనిచేయాలని అన్నారు. ముప్పవరం మాజీ సర్పంచ్, తెలుగుదేశం నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు మాట్లాడుతూ గ్రామంలో రెండు దశాబ్దాల క్రితం రక్షిత మంచినీటి కోసం నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు నిరుపయోగంగా ఉందని అన్నారు. గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. అధికారులు తక్షణమే ఆ సమస్య పరిష్కరించాలని కోరారు. గ్రామంలో కొన్ని ఇళ్లపైగా విద్యుత్తు తీగలు వెళుతున్నాయని, చాలా ప్రమాదకరంగా ఉన్నాయని చెప్పారు. డ్రైనేజీ సమస్య, ఇళ్ల స్థలాల సమస్య ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో పక్కా గృహాలు నిర్మించేందుకు కాంట్రాక్టర్ తమ దగ్గర డబ్బులు తీసుకున్నాడని, అయితే ఇళ్ల నిర్మాణం చేపట్టకుండానే పరారయ్యాడని తెలిపారు. ఈ విషయమై ఆర్డిఓ హౌసింగ్ ఏఈని వివరణ అడిగారు. అనంతరం గ్రామంలో కొన్ని ఇల్లు దగ్గరకు వెళ్లి, ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు అంటించి, కరపత్రాలు పంచారు. ఎంపిడిఒ బి రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజారావు, మార్టూరు ఎడిఎ కెవి శ్రీనివాసరావు, పంగులూరు ఎఒ సుబ్బారెడ్డి, పంచాయతీరాజ్ ఎఈ రామ్ కుమార్, ఎపిఎం జ్యోతి ప్రసాద్, ఎపిఒ సంతోషమ్మ, పంచాయితీ సెక్రటరీ జానీ బేగం, అల్లంనేని బ్రహ్మానందస్వామి, తెలుగుదేశం మండల అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, గుదిబండ్ల ఆదిరెడ్డి, గరిమిడి జగన్మోహనరావు పాల్గొన్నారు.



ముప్పవరంలో కరపత్రం అందజేస్తున్న అధికారులు

వేటపాలెం : 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం మండలంలోని దేశాయిపేట పంచాయతీలో బుధవారం నిర్వహించారు. సభకు ఎంపిడిఒ ఎంవిఎస్ శర్మ అధ్యక్షత వహించారు. సభలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ పి రామ్ కుమార్, ఎలక్ట్రికల్ ఎడి జె శ్రీనివాసరావు, పిఆర్ డిఈ శేషయ్య, ఎంఈఒ వెంకట సుబ్బయ్య, అగ్రికల్చర్ ఎఒ ఇజ్జగిరి కాశీ విశ్వనాథ్, తెలుగుదేశం నాయకులు నిమ్మన పిచ్చయ్య, బుద్ధి బసవచారి, వెంగళ భరత్, మాచర్ల సాంబశివరావు, కొలుకుల అయ్యప్ప, ఎర్ర మల్లేశ్వరి, జనసేన నాయకులు బుద్ధి శ్రీ హర్ష పాల్గొన్నారు.

పర్చూరు : 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని ఉప్పుటూరు, నాగులపాలెం, నూతలపాడు సచివాలయం వద్ద ప్రజా వేదిక సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంద రోజుల్లో సాధించిన ప్రగతిని వివరించారు.

కాలువలో పడి వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పంట పొలానికి నీరు పెట్టడానికి వెళ్లిన వ్యక్తి వర్షం తాకిడికి కాలువలో ప్రమాద వశాత్తు పడి మృతి చెందిన ఘటన బుధవారం మండలంలోని తాతవారిపాలెంలో జరిగింది. గ్రామానికి చెందిన పడమట రామారావు (70) అనే వృద్ధుడు యధావిధిగా తెల్లవారు జామున పంట పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో వర్షం రావడంతో ప్రమాదవశాత్తు కాలవలో జారిపడ్డాడు. ఎంతసేపటికి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించగా వేమవరం ఛానల్ నుండి పెద్దవరం వైపు వెళ్లే కాలువలో మృతి చెంది ఉండటాన్ని గుర్తించారు. పంట పొలానికి వెళ్ళిన వ్యక్తి మృతి చెందటంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుని భార్య కొన్నేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. కాగా మృతునికి ఇరువురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.



తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

దెబ్బతిన్న పంటను నమోదు చేయాలి

ప్రజాశక్తి - వేమూరు

కొల్లూరు మండలం ఈపూరు గ్రామ కౌలురైతు ఈపూరు నవనీతం భర్త కృపానందం పేరున కొల్లూరు రెవెన్యూ పరిధిలో 3.96 సెంట్లు కౌలు భూమిలో అరటి, పసుపు పంట సాగు చేశారు. కానీ ఈ నెలలో కృష్ణా నదికి వచ్చిన వరదకు పంట దెబ్బతిన్నదని, దినిని పంట నమోదు చేయమని ఎన్యూమరేషన్ టీం దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లినా భూమి ఆన్లైన్లో లేదని, నమోదు చేయడం కుదరదని తేల్చి చెప్పటంతో కృపానందం కుటుంబం ఆందోళనకు గురయ్యారు. ఇప్పటివరకు రూ.లక్షలు పెట్టుబడులు పెట్టి వరదలకు నష్టపోయామని, ఆన్లైన్లో నమోదు లేని కారణంగా అధికారులు పంట నష్టం నమోదు చేయకపోవడం పట్ల తాము తీవ్రంగా నష్టాలను చవిచూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం గత్యంతరం లేక వినతి పత్రం రూపంలో తహశీల్దారు దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. తహశీల్దారు అందుబాటులో లేకపోవడంతో ఆర్ఐకి విన్నత పత్రం అందజేసినట్లు కృపానందం తెలిపారు.

ఎంపిడిఒ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - రేపల్లె



ఎంపిడిఒ శోభారాణి

ఎంపిడిఒగా ఎం శోభారాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వర కు ఎంపిడిఒగా విధులు నిర్వహి స్తున్న కె శివ పార్వతి బదిలీ కావటంతో ఆమె స్థానంలో గతంలో పనిచేసిన శోభారాణి తిరిగి యధా స్థానానికి వచ్చా రు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన శివపార్వతికి వీడ్కోలు చెబుతూ నూతన ఎంపిడిఒ శోభారాణికి కార్యాల య ఉద్యోగులు స్వాగతం పలికారు. ఇరువురిని ఘనంగా సత్కరించారు.



కరపత్రాలు అందజేస్తున్న టిడిపి నాయకులు

37వ డివిజన్‌లో 'ఇది మంచి ప్రభుత్వం'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నగరంలోని 37వ డివిజన్, 88వ బూత్‌లో 'ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి డివిజన్ ఇంచార్జ్ మేడికొండ మోహన్‌రావు, యూనిట్ ఇంచార్జ్ ఆలా నరసింహారావు, నాయకులు నిడమానురి పావని, అజయ్ బాబు, పోటు పద్మావతి, బెజవాడ మురళీకృష్ణ పాల్గొన్నారు.

రైతుల కోసమే 'పొలం పిలుస్తోంది..'

ప్రజాశక్తి-దర్శి

రైతులకు మేలు చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. తాళ్లూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ప్రకతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలన్నారు. పురుగుమందులు అధికంగా వినియోగించరాని తెలిపారు. కార్యక్రమంలో తాళ్లూరు ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

పార్వతమ్మకు ఘన నివాళి

ప్రజాశక్తి -కనిగిరి

ఒంగోలు మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివి అని కనిగిరి ఎంఎస్ఆర్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి. వెంకట్ రెడ్డి తెలిపారు. పార్వతమ్మ మతికి దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కళాశాల మరియు జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఎంఎస్ఆర్ కళాశాల అధ్యాపకులు కొండారెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కొండపి : మండల పరిధిలోని గోగినేనివారిపాలెంలో టిడిపి నాయకుడు బొద్దులూరి నరసింహులు ఆధ్వర్యంలో మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మంచితనానికి, మానవత్వానికి దాతృత్వానికి నిలువెత్తు నిదర్శనమైన మాగుంట పార్వతమ్మ తెలిపారు.

జాతీయ ఖోఖో పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - పంగులూరు



ఎ శ్రీను



పి వెంకటేశ్వర్లు



వి సాగర్

ఈనెల 28నుండి అక్టోబర్ 3వరకు జార్ఖండ్ రాష్ట్రంలోని షిండిగి పట్టణంలో జరిగే అండర్ 14 బాల, బాలికల జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు పంగులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ముగ్గురు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం కొప్పోలు రమాదేవి తెలిపారు. తమ పాఠశాల్లో 9వ తరగతి చదువుతున్న ఆళ్ల శ్రీను, పేరం వెంకటేశ్వర్లు, 8వ తరగతి చదువుతున్న వల్లి సాగర్ ఎంపికైనట్లు చెప్పారు. ఈ ముగ్గురు విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల్లో కూడా మేటిగా ఆడుతూ మంచి ప్రతిభ కనబరుస్తున్నారని చెప్పారు. స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల్లోనీ ఎస్ఆర్ఆర్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారని చెప్పారు. జాతీయ స్థాయిలో ఆడేందుకు ఆంధ్రప్రదేశ్ టీం తరపున ఆడేందుకు తమ విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగా ఉందని తెలిపారు. మంచి ప్రతిభ కనబరిచి విజయం సాధించి పతకాలతో తిరిగి రావాలని ఉపాధ్యాయ బృందం అభినందించారు. వీరికి శిక్షణ ఇచ్చిన కళాశాల పిడి సీతారామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇసుక అందుబాటులోకి తేవాలని వినతి

ప్రజాశక్తి - చీరాల

నియోజకవర్గంలో ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులకు ఉపా ధిలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పాపారావు అన్నారు. ఇసుక పాయింట్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని కోరుతూ తహశీల్దారు గోపికృష్ణకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ చీరాల ప్రాంతంలో నదులు లేనందువలన ఇసుక కొరత తీవ్రంగా ఏర్పడిందని అన్నారు. ఇసుక ఉంటేనే టాపీ కార్మికులకు పని దొరుకుతుందని అన్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం తెచ్చినప్పటికి చీరాలలో నేటికీ అమలు కాలేదని పేర్కొన్నారు. అధికారులు, పాలకులు చిత్తశుద్ధితో ఇసుక చీరాల ప్రాంతానికి తెచ్చి పాయింట్ ఏర్పాటు చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో రామకృష్ణ, శ్రీనివాస్, పాకల సాంబయ్య పాల్గొన్నారు.



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ కన్నుమూత

- అనారోగ్యంతో చెన్నైలో మృతి
- ఎంపీ మాగుంటను ఫోన్‌లో పరామర్శించిన సిఎం చంద్రబాబు
- నేడు నెల్లూరులో అంత్యక్రియలు




మాగుంట పార్వతమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త, కీర్తిశేషులు మాగుంట సుబ్బరామరెడ్డి సతీమణి మాగుంట పార్వతమ్మ (77) బుధవారం తెల్లవారుజామున చెన్నైలో తుదిశ్వాస విడిచారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం ఆమె పరిస్థితి విషమించడంతో చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో కుటుంబసభ్యులు చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ మాగుంట పార్వతమ్మ కన్నుమూశారు. ఏప్రిల్ 22వ తేదీ మాగుంట సుబ్బారారెడ్డి కుమారుడు మాగుంట విజయ్‌రెడ్డి అనారోగ్యంతో కన్నుమూశాడు. ఇప్పుడు మాగుంట పార్వతమ్మ చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

మాగుంట పార్వతమ్మ నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెంలో బెజవాడ రామారెడ్డి దంపతులకు 1947 జూలై 27న జన్మించారు. 1967 ఫిబ్రవరి 19న ప్రముఖ వ్యాపారవేత్త మాగుంట సుబ్బరామరెడ్డితో పార్వతమ్మ వివాహం జరిగింది. వారికి కుమారుడు విజయ్‌రెడ్డి, కుమార్తె సుమాలిని జన్మించారు. కోడలు మమత, మనవడు జూనియర్ సుబ్బరామరెడ్డి, అల్లుడు ఆనం శివకుమార్‌రెడ్డి, మనవడు అనీష్ ఉన్నారు. 1995 డిసెంబర్ 1న ఒంగోలులోని తన కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ముచ్చటిస్తున్న సమయంలో నక్సలైట్ల కాల్పుల్లో ఎంపీ మాగుంట సుబ్బరామరెడ్డి అకాల మరణం చెందారు. అనంతరం 1996 భారత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాగుంట పార్వతమ్మ ఒంగోలు నుండి పోటీ చేసి గెలిచి 11వ లోక్‌సభకు ఎంపీగా ఎన్నికయ్యారు. మాగుంట పార్వతమ్మ 2004లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కావలి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004-2009 మధ్య కాలంలో ఎమ్మెల్యేగా ప్రజలకు విశేష సేవలు అందించారు. 2012లో జరిగిన ఒంగోలు శాసనసభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి ఓడిపోయారు. మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలు నెల్లూరు దర్గామిట్ట సరస్వతినగర్‌లో గురువారం మధ్యాహ్నం జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

సిఎం చంద్రబాబు సంతాపం

మాగుంట పార్వతమ్మ మృతిచెందిన నేపథ్యంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికి సిఎం చంద్రబాబునాయుడు ఫోన్ చేశారు. పార్వతమ్మ మృతికి సంతాపం తెలిపారు. మాగుంట కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

మాగుంట పార్వతమ్మ మృతి బాధాకరం
మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ మృతి బాధాకరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమం, సచివాలయాల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి తెలిపారు. నెల్లూరులో పార్వతమ్మ మృతదేహాన్ని సందర్శించి.. నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పార్వతమ్మ ఒంగోలు ఎంపీగా నాడు జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. జిల్లా అభివృద్ధిలో మాగుంట కుటుంబం చెరగని ముద్ర వేసిందన్నారు. మాగుంట పార్వతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

మాగుంట అభిమానుల నివాళి

మాజీ పార్లమెంట్ సభ్యులు మాగుంట పార్వతమ్మ మరణించటంతో మాగుంట అభిమానులు అమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి మాగుంట పార్వతమ్మ చేసిన సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో అయినాబత్తిన ఘనశ్యామ్ తాతా ప్రసాద్, బెల్లం సత్యనారాయణ, కుప్పా రంగసాయి, ఆత్మకూరి బ్రహ్మయ్య, కండే శ్రీనివాసులు, కుమారస్వామి కుమార్, కార్పొరేటర్ రమేష్, బొద్దులూరి నరసింహులు తిరుమలశెట్టి శ్రీనివాస్, రామారావు, ఆళ్ల శ్రీనివాస రెడ్డి, మేడిది రవి, చిలిపి శ్రీనివాస రెడ్డి. రాము, స్వర్ణ శ్రీహరి, జజ్జర బాల కోటయ్య మల్లవరపు కష్ణ రెడ్డి, ముజీబ్, షేక్ నసీర్ మాగుంట అభిమానులు పాల్గొన్నారు.

మాగుంట పార్వతమ్మ మృతికి సంతాపం

మాగుంట పార్వతమ్మ అనారోగ్యంతో మరణించడంతో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. మాగుంట శ్రీనివాసరెడ్డిని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి కలసి పరామర్శించారు.

నివాళులు అర్పించిన పలువురు నేతలు

నెల్లూరు సరస్వతి నగర్‌లోని మాగుంట స్వగృహంలో మాగుంట పార్వతమ్మ భౌతికకాయానికి పలువురు ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కొవ్వూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, రూప్ యాదవ్ గారు, నెల్లూరు జడ్పీ ఛైర్‌పర్సన్ అరుణమ్మ, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కష్ణారెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, నెల్లూరు మాజీ పార్లమెంట్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

'సూపర్ సిక్స్'తో మోసం చేసిన ప్రభుత్వం

- ప్రభుత్వ మొద్దు నిద్ర లేపేందుకే 'థాలి బజావ్'
- డిసిసి అధ్యక్షులు షేక్ సైదా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయినా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా మోసం చేస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా విమర్శించారు. మొద్దు నిద్రలో ఉన్న ప్రభుత్వాన్ని లేపేందుకు 'థాలి బజావ్' కార్యక్రమం చేపట్టామన్నారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు డిసిసి ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద థాలి బజావ్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి షేక్ సైదా అధ్యక్షత వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదని, ' ఇది మంచి ప్రభుత్వం' పేరుతో గత వైసిపి ప్రభుత్వం మాదిరిగానే ఇంటింటికీ స్టికర్స్ వేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నగర అధ్యక్షురాలు తురకపల్లి నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యా సంవత్సరం మొదలై 4 నెలలు అయినా తల్లికి వందనం పథకం అమలు చేయలేదని విమర్శించారు. డిసిసి అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత రవాణా పథకాన్ని అమలుపరిచారన్నారు. కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అధ్యయనం చేయడానికి సమయం పడుతుందని మొదట ఆగస్టు 15, దీపావళి తర్వాత అమలు చేస్తామంటున్నారని పేర్కొన్నారు. 100 రోజుల వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు, రాష్ట్ర ప్రజల దష్టి మరల్చేందుకు తిరుపతి వెంకటేశ్వర స్వామిని వాడుకుంటూ కూటమి ప్రభుత్వం నీచరాజకీయాలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పగడాల పెద్ద రంగా స్వామి, పుట్లూరు కొండా రెడ్డి, దేవరపల్లి సుబ్బా రెడ్డి, జావేద్ అన్వర్, పాలపర్తి విజేష్ రాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉద్దంది మల్లికార్జున, షేక్ రసూల్, ఉంగరాల శ్రీను, మన్నం ప్రసన్న రాజు, బొడ్డు సతీష్, మెడబలికి వెంకటేశ్వర్లు, గోరంట్ల కోటేశ్వరరావు, షజిద్ ఖాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేహాన్న భాను, యూత్ కాంగ్రెస్ నాయకులు కైపు వెంకట కృష్ణారెడ్డి, నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

వరి పంట పరిశీలన

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మండలంలోని పెద నాగులవరం, నికరంపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా క్షేత్రపర్యటనకు వెళ్లిన ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు వరి పొలంను పరిశీలించి రైతులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పెద్ద నాగులవరం నికరంపల్లి రైతుసేవా కేంద్రం సిబ్బంది నవ్య, గణేష్, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

● ట్రాఫిక్ చిక్కులకు చెక్.!



ఒంగోలులోని సుందరయ్య భవన్ రోడ్డులో ఎక్కువగా హాస్పిటళ్లు ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటోంది. దీనిపై ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించారు. వాహనాల పార్కింగ్‌ను అటూఇటూ కాకుండా రోడ్డు మధ్యలో ఏర్పాటుచేశారు. దీని వల్ల ట్రాఫిక్ సమస్య చాలా వరకు పరిష్కారమైందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- ప్రజాశక్తి, ఒంగోలు

100 రోజుల పరిపాలనలో

జిల్లాలో ఎంతో అభివృద్ధి

- పేదల సంక్షేమమే లక్ష్యం - రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి

ప్రజాశక్తి-కొండపి

పేదల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. 100 రోజుల పరిపాలనలో జిల్లాలో ఎంతో అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. బుధవారం కొండపి నియోజకవర్గ కేంద్రం కొండపిలో జరిగిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం సందర్భంగా మంత్రి బాలవీరాంజనేయస్వామి, కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియాతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి 100 రోజుల ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. 'ఇది మంచి ప్రభుత్వం' కరపత్రాలను, స్టిక్కర్లను మంత్రితో కలిసి స్థానిక నాయకులు, అధికారులు ప్రతి ఇంటికి అందించారు. ఈ సందర్భంగా కొండపి గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి స్వామి మాట్లాడారు. మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తామన్నారు. 2014-19 కాలంలో 13,616 మంది ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం కింద ఇల్లు నిర్మించుకోవడం జరిగిందని, వారికి రావాల్సిన బిల్లులు త్వరలో చెల్లించేలా వెరిఫికేషన్ జరుగుతోందని,



మాట్లాడుతున్న మంత్రి స్వామి

లబ్ధిదారులందరికి త్వరలో బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అక్టోబర్ ఒకటి నుండి అర్హత కలిగిన పెన్షన్‌దారులకు పెన్షన్ మంజూరు చేసేలా గ్రామ సభలు నిర్వహించి పెన్షన్ లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు.

జిల్లా కలెక్టర్ తమీమ్‌అన్సారియా మాట్లాడుతూ అర్హత వుండి పెన్షన్ రాలేని వారికి అక్టోబర్ నెల నుండి గ్రామసభలు నిర్వహించి అర్హత గల పెన్షన్ లబ్ధిదారులను గురిస్తామన్నారు. ప్రతి శనివారం హౌసింగ్ డే జరుపుకుంటూ ఇల్లు మంజురైన లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాసరావు పొలం బడి కార్యక్రమం వివరాలను, ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో సుబ్బారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణి, తహశీల్దార్ మురళి పాల్గొన్నారు.



ఉద్యోగులను దుర్భాషలాడుతున్న టిడిపి నేతలు

జడ్పీ కార్యాలయంలో టిడిపి నేతల దౌర్జన్యం

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

అధికారపార్టీ టిడిపి నేతలు అధికారుల పట్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకే వెళ్లి.. వారిని వ్యక్తిగతంగా దూషిస్తూ.. దౌర్జన్యానికి దిగుతున్నారు. బదిలీల సందర్భంగా దర్శి నియోజకవర్గంలో పలువురికి అనుకూల ప్రాంతాలలో పోస్టింగ్‌లు ఇవ్వాలని జడ్పీ కార్యాలయానికి ఫైల్ పంపినట్లు తెలిసింది. దాని ప్రకారం పోస్టింగ్‌లు ఇవ్వకపోవడంతో బుధవారం ఒంగోలులోని జడ్పీ కార్యాలయంలోకి టిడిపి దర్శి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మీ అనుచరులు వెళ్లి అక్కడ పనిచేస్తున్న అధికారులు, సిబ్బందిపై రాయటానికి వీల్లేని పదజాలంతో దుర్భాషలాడారు. వారిని బెదిరించారు. ఇప్పుడున్నది టిడిపి ప్రభుత్వమని, గతంలోలా చేస్తే ఒక్కొక్కరి సంగతి తేలుస్తామని హెచ్చరించారు. జడ్పీ కార్యాలయంలో నానా హంగామా సృష్టించారు. పాలన మొదలైన వంద రోజుల్లోనే ఇంత దౌర్జన్యం చేస్తున్నారంటే.. ముందుముందు ఎలా ఉంటుందోనని అధికారులు, సిబ్బంది భయపడుతున్నారు.